విదేశీ చదువులకు దక్కని సాయం

- బ్రాహ్మణ విద్యార్థుల పరిస్థితి అత్యంత దయనీయం
- సర్కార్‌పై నమ్మకంతో అప్పులు చేసి విదేశాలకు..
- పెండింగ్ నిధులు విడుదల చేయని సర్కార్
- అప్పుల భారంతో తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు
- తిరిగొచ్చేందుకు పలువురు విద్యార్థులు సిద్ధం
- 'బెస్ట్' స్కీమ్ లబ్ధిదారులదీ అదే దుస్థితి

హైదరాబాద్, అక్టోబర్ 28(నమస్తే తెలంగాణ): బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సహకారంతో వివేకానంద విదేశీ విద్యా పథకం కింద విదేశీ చదువులకు వెళ్లిన పేద బ్రాహ్మణ విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కార్యకలాపాలు నిలిచిపోవడం, విదేశీ యూనివర్సిటీల్లో చేరిన విద్యార్థులకు అందజేయాల్సిన సాయాన్ని ప్రభుత్వం విడుదల చేయకపోవడమే ఈ దుస్థితికి కారణం. అక్కడ చదువులు కొనసాగించలేక, చదువులు మధ్యలో మానేసి స్వదేశానికి తిరిగి రాలేక, ఒకవేళ వచ్చినా ఇప్పటికే చేసిన అప్పులు, వాటి వడ్డీలు ఎలా తీర్చాలో తోచక సతమతమవుతున్నారు. వివేకానంద విదేశీ విద్యా పథకం కింద 2023-24 విద్యా సంవత్సరంలో 280 మంది విదేశీ విద్యాలయాల్లో ప్రవేశాలు పొందారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వారికి నిధుల చెల్లింపు నిలిచిపోయింది. అనంతరం రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకూ ఆ బకాయిలను చెల్లించలేదు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా తమ ఫీజులు రీయింబర్స్ అవుతాయనే ఉద్దేశంతో చాలామంది అప్పులుచేసి విదేశాల్లో అడ్మిషన్లు పొందారు. ఫీజులు రీయింబర్స్ రాకపోవడంతో అప్పులు తీర్చే దారిలేక తలలు పట్టుకుంటున్నారు. పలువురు విద్యార్థులు స్వదేశానికి తిరిగొచ్చి ఉన్న ఆస్తులను అమ్మి బాకీలు తీర్చుకుందామనే యోచనలో ఉన్నట్టు సమాచారం. వారి తల్లిదండ్రులు ప్రతిరోజూ బ్రాహ్మణ పరిషత్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదు. విదేశాల్లో ఉన్న 280 మందికి ఫీజు రీయింబర్స్ చేయాలంటే సుమారు రూ.50 కోట్లు అవసరమవుతాయని అధికారవర్గాలు తెలిపాయి. 2024-25 విద్యా సంవత్సరానికి మరో 200 మంది విద్యార్థులను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసినప్పటికీ వారికి మంజూరు పత్రాలు జారీ చేయలేదు.

'బెస్ట్' అభ్యర్థుల పరిస్థితి అగమ్యగోచరం

బ్రాహ్మిణ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ స్కీమ్ ఆఫ్ తెలంగాణ(బెస్ట్) పథకం అభ్యర్థులు సైతం ప్రభుత్వ నిధుల కోసం వేయికండ్లతో ఎదురుచూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలనాటికే 400 మందిని ఈ పథకం కింద ఎంపికచేయగా, మరో 1,500 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా యి. కనీసం ఎంపికైన అభ్యర్థులకైనా నిధులు విడుదల చేస్తే వారు ఏదో ఒక వ్యాపారం చేసుకొని సొంతకాళ్లపై నిలబడే వీలు కలుగుతుంది. బెస్ట్ పథకం కింద నిధులు వస్తాయన్న ఆశతో ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని వ్యాపారాలు ప్రారంభించిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వడ్డీల భారం పడుతున్నది. ఈ పథకం కింద ఇప్పటికే ఎంపికచేసినవారికి నిధులు చెల్లించాలంటే రూ.20 కోట్లు కావాలని అధికారులు చెప్తున్నారు.

ఆలస్యంగా సబ్సిడీ లేఖ

- ఈఆర్సీకి ఇవ్వడంలో నిర్లిప్తత
- చివరి నిమిషంలో సబ్సిడీ రూపంలో రూ. 11,499 కోట్లు ఇస్తామన్న సర్కారు

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని వ్యవసాయ కనెక్షన్లు, గృహజ్యోతి కింద అందజేసే సబ్సిడీ కాన్సెంట్ లేఖను ఈఆర్సీకి ఇవ్వడంలో సర్కారు జాప్యం చేసింది. దీని ప్రభావం ఈఆర్సీ ఆర్డర్లపై పడింది. ఈ లేఖ అందిన తర్వాత ఎట్టకేలకు ఈఆర్సీ తన నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రభుత్వం 2024 -25 సంవత్సరంలో రూ. 11,499. 52 కోట్లను సబ్సిడీ కింద డిస్కంలకు చెల్లిస్తామని హామీనిచ్చింది. ఎలక్ట్రిసిటీ యాక్ట్ 65 ప్రకారం సబ్సిడీ మొత్తాన్ని ప్రభుత్వం భరించేందుకు ఈఆర్సీ అనుమతినిస్తుంది. అయితే ఈ మొత్తాన్ని అగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్ (ఏఆర్ఆర్)లో డిస్కంలు క్లెయిమ్ చేసుకుంటాయి. ఇందుకు ఈఆర్సీ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. అయితే సోమవారం సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వం హామీపత్రాన్ని ఈఆర్సీకి సమర్పించలేదు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆమోదం కోసం ఆర్థికశాఖ అధికారులు పంపగా, ఎట్టకేలకు సాయంత్రం 6 గంటల తర్వాత ఆయన ఆమోదం తెలిపారు. ఆయా వివరాలను ఈఆర్సీకి అందజేశారు. గృహజ్యోతి కింద రూ. 1,699. 45 కోట్లు, ఉచిత విద్యుత్తు కింద రూ.9,800.07 కోట్లను సబ్సిడీగా పేర్కొంది.

సబ్సిడీ వివరాలు (కోట్లల్లో)

కేటగిరి	ఎస్పీడీసీఎల్	ఎన్పీడీసీఎల్	సెస్(సిరిసిల్ల)	మొత్తం
ఎల్‌టీ -1(గృహ)	849.26	827.51	22.68	1,699.45
ఎల్ -5 అగ్రికల్చర్	3,165.80	6,313.84	320.43	9,800.07
మొత్తం	4,015.06	7,141.35	343.11	11,499.52

ఈఆర్సీ నూతన చైర్మన్‌గా జస్టిస్ నాగార్జున

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ విద్యుత్తు నియంత్రణ మండలి(ఈఆర్సీ) నూతన చైర్మన్‌గా జస్టిస్ దేవరాజు నాగార్జున నియమితులయ్యారు. ఆయనను నియమిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వనపర్తి జిల్లాకు చెందిన నాగార్జున..ప్రాథమిక విద్యాభ్యాసం అదే జిల్లాలో కొనసాగించారు. డిగ్రీ ఆర్‌వీడీ కాలేజీలో, గుల్బర్గాలోని ఎస్ఎస్ఎల్ కాలేజీలో లా, ఉస్మానియా వర్సిటీలో ఎల్ఎల్ఎం పూర్తిచేయగా, అమెరికాలోనూ పలు న్యాయకోర్సులు అభ్యసించారు. 1986లో న్యాయవాదిగా, 1991 మే1న జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. 2004లో సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందారు. 2019లో కామారెడ్డి జిల్లా జడ్జిగా విధులు నిర్వహించారు. 2022లో హైకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. 2023లో మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యి అక్కడే విరమణ పొందారు.

విద్యుత్తు చార్జీల పెంపు ప్రతిపాదనలు తిరస్కరణ

- రూ. 1800 కోట్ల పెంపును రిజెక్ట్ చేసిన ఈఆర్సీ
- 800 యూనిట్లు దాటిన వారి ఫిక్స్‌డ్ చార్జీలు పెంపు
- మరికొన్ని క్యాటగిరీలకూ వడ్డన
- విద్యుత్ సంస్థల పిటిషన్లపై నిర్ణయం వెల్లడి



వివరాలను వెల్లడిస్తున్న ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగారావు, సభ్యులు

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో విద్యుత్తు చార్జీల పెంపు ప్రతిపాదనలను విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించింది. రూ. 1800కోట్ల పెంపునకు డిస్కంలు ప్రతిపాదనలు సమర్పించగా, ఈఆర్సీ ఆమోదించలేదు. దీంతో విద్యుత్తు చార్జీల పెంపునకు బ్రేక్‌పడింది. మొత్తంగా చార్జీల వడ్డన ఉంటుందని కంగారుపడ్డ వినియోగదారులకు ఈఆర్సీ నిర్ణయంతో ఉపశమనం కలిగింది. సోమవారం ఎర్రగడ్డలోని విద్యుత్తు నియంత్రణ భవన్‌లో ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగారావు, సభ్యులు బండారు కృష్ణయ్య, మనోహర్‌రాజు ఈఆర్సీ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. డిస్కంలు ప్రతిపాదించిన చార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించామని, చార్జీల్లో ఎలాంటి మార్పులుండవని ప్రకటించారు. అయితే కొన్ని క్యాటగిరీల్లో మార్పులతో 0.47శాతం టారిఫ్‌రేట్లు పెరిగాయని వివరించారు. దీంతో సామాన్య, మధ్యతరగతి వారిపై భారం పడదని తెలిపారు. అయితే కొన్ని కేటగిరి వినియోగదారుల ఫిక్స్‌డ్ చార్జీలను పెంచారు. విద్యుత్ సంస్థలు దాఖలు చేసిన 9 పిటిషన్లపై ఈ మేరకు నిర్ణయం వెల్లడించింది.

ఫిక్స్‌డ్ ఛార్జీల పెంపు ఇలా..

- డొమెస్టిక్ కేటగిరిలో 801 యూనిట్లకు పై గల వారికి ఫిక్స్‌డ్ చార్జీలను రూ. 10 నుంచి రూ. 50కి పెంచాలని డిస్కంలు ప్రతిపాదించగా, ఇందుకు ఈఆర్సీ ఆమోదం తెలిపింది.
- వినియోగదారుల టారిఫ్‌ను రూ. 7.65కు పెంచాలనే ప్రతిపాదనను తిరస్కరించింది.
- హెచ్‌టీ (1) కేటగిరిలో 11కేవీ, 33, కేవీ, 132 కేవీ అయితే ఈ క్యాటగిరీ కనెక్షన్ల ఫిక్స్‌డ్ చార్జీలను రూ. 475 నుంచి రూ. 500కు పెంచింది.
- దేవాలయాలు, మసీదులు, చర్చిల ఫిక్స్‌డ్ చార్జీలను రూ. 475 నుంచి రూ. 500కు, ఎయిర్‌పోర్టులు, బస్‌స్టేషన్లు, ఇరిగేషన్, రైల్వేస్టేషన్ల ఫిక్స్‌డ్ చార్జీలను రూ. 475 నుంచి రూ. 500కు, ఎత్తిపోతల పథకాలకు రూ. 275 నుంచి రూ.300కు పెంచారు.

ఈఆర్సీ తిరస్కరించినవి..

- డొమెస్టిక్ క్యాటగిరి అయిన (ఎల్‌టీ 1 (ఏ) క్యాటగిరీ టారిఫ్‌లో ఎలాంటి మార్పులు లేవు. అయితే నెలవారీగా కనిష్ట విద్యుత్తు చార్జీలను ఈఆర్సీ ఎత్తివేసింది.
- 300 యూనిట్లు దాటిన వినియోగదారుల ఫిక్స్‌డ్ చార్జీలను రూ. 10 నుంచి రూ.50కి పెంచాలని డిస్కంలు ప్రతిపాదించగా, దీనిని ఈఆర్సీ తిరస్కరించింది. దీంతో 301 యూనిట్ల నుంచి 800 యూనిట్ల వరకు ఫిక్స్‌డ్ చార్జీ రూ. 10గానే ఉండనుంది.
- కమర్షియల్ (ఎల్‌టీ -2) క్యాటగిరీ వినియోగదారులకు 60 యూనిట్ల వరకు రూ. 60 ఫిక్స్‌డ్ చార్జీగా తీసుకుంటున్నారు. డిస్కంలు యూనిట్లను బట్టి రూ. 70 నుంచి రూ. 150 వరకు ప్రతిపాదించగా, ఆమోదించింది.
- పరిశ్రమల (ఎల్‌టీ 3) కేటగిరిలో ఫిక్స్‌డ్ చార్జీలను రూ. 75 నుంచి రూ.150కి పెంచాలని డిస్కంలు కోరగా, రూ.100, షిపికల్చర్, ప్రాన్ కల్చర్, షుగర్‌కేన్ పరిశ్రమలకు ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ. 36 నుంచి రూ. 50కు పెంచారు.
- మష్రూమ్ ఫామ్స్, ర్యాబిట్, గొర్రెలు, మేకల ఫామ్స్ ఫిక్స్‌డ్ చార్జీలను రూ. 75 నుంచి రూ.100కు పెంచారు.

ఈఆర్సీకి కొత్త హంగులద్దాం: శ్రీరంగారావు

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): తన పదవీకాలంలో ఈఆర్సీకి కొత్త హంగులద్దానమి ఈఆర్సీ చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు తెలిపారు. ఈఆర్సీ చైర్మన్ బాధ్యతలను నుంచి ఆయన మంగళవారం వైదొలగనున్న నేపథ్యంలో ఆయన 'నమస్తే తెలంగాణ' తో ప్రత్యేకంగా మాట్లాడారు. తాము క్షేత్రస్థాయికి వెళ్లి దేశంలో ఎక్కడాలేని విధంగా వినియోగదారులకు ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించినట్టు తెలిపారు. చట్టప్రకారం గల నిబంధనలు, ప్రమాణాలు ముద్రించి పుస్తకాలను అందజేశాం. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఆన్‌లైన్ పోర్టల్, ఈఆర్సీ ఆఫీసులో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు. విద్యుత్తు ప్రమాదాల బారినపడి మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. కేవలం 40 రోజుల్లోనే 9 పిటిషన్లపై బహిరంగ విచారణలు చేపట్టి ఆర్డర్లు జారీ చేసినట్టు వివరించారు. కేసీఆర్ సర్కారు సహకారంతో ఎకరం స్థలంలో అద్భుత భవనాన్ని నిర్మించామని, పదవీకాలం తనకు సంతృప్తినిచ్చిందని చెప్పారు.

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ కిషన్

విద్యానగర్, అక్టోబర్ 28: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా (ఎలక్టెడ్) 2024-25 సంవత్సరానికి గాను కరీంనగర్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ కిషన్ గెలుపొందినట్టు రాష్ట్ర శాఖ ప్రకటించింది. ఉపాధ్యక్షుడిగా కరీంనగర్‌కు చెందిన డాక్టర్ ఎంఎల్ఎన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ పొలాస రాంకిరణ్ గెలుపొందినట్టు వివరించింది. సెంట్రల్ కౌన్సిల్ మెంబర్లుగా కరీంనగర్‌కు చెందిన డాక్టర్ రాజేశ్వర్, కౌన్సిల్ మెంబర్‌గా డాక్టర్ అలీం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, ఎన్నిక పట్ల కరీంనగర్ ఐఎంఏ బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎనమల్ల నరేశ్, డాక్టర్ నవీన్‌కుమార్ హర్షం వ్యక్తంచేశారు.

అక్రమంగా వృద్ధురాలి భూమి రిజిస్ట్రేషన్

గట్టు, అక్టోబర్ 28: తన పొలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని జోగుళాంబ గద్వాల జిల్లా పెంచికలపాడుకు చెందిన వృద్ధురాలు మాల తిమ్మక్క ఆవేదన వ్యక్తంచేసింది. సోమవారం గట్టు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టింది. 283/1, 282/1ఏ తదితర సర్వే నెంబర్లలో ఉన్న తన మూడెకరాల పొలాన్ని తనకు సంబంధం లేని వ్యక్తికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారంటూ ఆమె ఆరోపించించి. అధికారులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని తహసీల్దార్ ఎదుట వాపోయింది. వృద్ధురాలి నుంచి పూర్తి వివరాలు తెలుసుకొన్న తర్వాతే రిజిస్ట్రేషన్ చేశామని, ఇందులో తమ తప్పు ఏమీ లేదని తహసీల్దార్ సరితారాణి స్పష్టంచేశారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై దృష్టి

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలలకోసారి సమీక్షాసమావేశం నిర్వహించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య లైజన్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణిభవన్‌లో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ పదోన్నతులు, రక్షణ కమిటీల్లో కనీసం ఇద్దరు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన సభ్యులను నియమించాలని సూచించారు. సింగరేణి సీఎండీ బలరాం పాల్గొన్నారు.

ఆగిన మరో ఆటోడ్రైవర్ గుండె

- పది నెలలుగా ఉపాధి కరువు
- కుటుంబ పోషణ భారమై మనోవేదన
- గుండెపోటుతో కుప్పకూలి మృత్యువాత

ఎదులాపురం వెంకటేశ్వర్లు ఫైల్

వీణవంక, అక్టోబర్ 28: కుటుంబ పోషణ భారమై.. తీవ్ర మనోవేదనకు లోనైన ఆటోడ్రైవర్ గుండెపోటుతో మృతి చెందాడు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరుకు చెందిన ఎదులాపురం వెంకటేశ్వర్లు (43) సుమారు 25 ఏండ్లుగా మోటర్ ఫీల్డ్‌పై ఆధారపడి జీవిస్తున్నాడు. 12 ఏండ్ల క్రితం ఆటో తీసుకొని చల్లూరు నుంచి కరీంగనర్‌కు నడిపిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో అతడి ఉపాధిపై దెబ్బపడింది. సోమవారం కరీంనగర్‌లో సామగ్రి తీసుకురావడానికి కిరాయికి వెళ్లాడు. గంజ్ మార్కెట్‌లో సామగ్రిని ఆటోలో వేస్తుండగానే గుండెపోటుతో వెంకటేశ్వర్లు ఒక్కసారిగా కుప్పకూలాడు. గమనించిన చుట్టు పక్కల వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి.. దగ్గర్లోని దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు, ఆటో యూనియన్ సభ్యులు కోరుతున్నారు.

జేఈఈ మెయిన్స్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 28(నమస్తే తెలంగాణ): దేశంలోని ప్రతిష్టాత్మక ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ మెయిన్స్-2025 షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సోమవారం విడుదల చేసింది. సెషన్-1కు సోమవారం నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరించనుండగా, జనవరి చివరివారంలో పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే, సెషన్-2కు జనవరి 31నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఏప్రిల్ 1నుంచి 8 మధ్య పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్ష గడువు 3గంటలు కాగా, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో సెక్షన్-ఏలో 20, సెక్షన్-బీలో 5ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో సబ్జెక్టులో 100మార్కుల చొప్పున మొత్తం 300మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు.

జేఈఈ మెయిన్స్-2025 షెడ్యూల్ వివరాలు

సెషన్-1

- ఆన్‌లైన్ దరఖాస్తులు - 28-10-2024 నుంచి 22-11-2024 వరకు
- అప్లికేషన్ ఫీజు చెల్లించేందుకు గడువు - 22-11-2024(రాత్రి 11.50గంటల వరకు)
- ఆన్‌లైన్ దరఖాస్తుల్లో సవరణలు - ఎన్‌టీఏ వెబ్‌సైట్‌లో ఇస్తారు
- సిటీ ఇంటిమేషన్ - జనవరి 2025మొదటి వారంలో ఇస్తారు
- ఎన్‌టీఏ వెబ్‌సైట్ నుంచి అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ - పరీక్ష తేదీకి 3రోజుల ముందు
- పరీక్ష తేదీలు - జనవరి 22 నుంచి జనవరి 31మధ్య(టెంటటివ్)
- ఫలితాలు - ఫిబ్రవరి 12 వరకు

సెషన్-2

- ఆన్‌లైన్ దరఖాస్తులు- 31-01-2025 నుంచి 24-02-2024 రాత్రి 9గంటల వరకు
- అప్లికేషన్ ఫీజు చెల్లింపు గడువు- 24-02-2024(రాత్రి 11.50గం.ల వరకు)
- సిటీ ఇంటిమేషన్- మార్చి రెండో వారం
- ఎన్‌టీఏ వెబ్‌సైట్ నుంచి అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్- పరీక్షకు మూడు రోజుల ముందు
- పరీక్ష తేదీలు- ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 8మధ్య(టెంటటివ్) ఫలితాలు- ఏప్రిల్ 17వరకు

ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలి: మంత్రి పొన్నం

హైదరాబాద్, అక్టోబర్28 (నమస్తే తెలంగాణ): కులవృత్తిదారుల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కృషి చేయాలని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సూచించారు. మాసాబ్‌ట్యాంక్‌లోని దామోదరం సంజీవయ్య భవన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించి, బీసీ సంక్షేమశాఖ అధికారులతో సమావేశమయ్యారు.

బీసీ గురుకులాల్లో మెరుగైన సదుపాయాలు

గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలతోపాటు సమగ్ర వికాస కోసం కృషి చేయాలని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్స్ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బోర్డులో తీసుకున్న నిర్ణయాలను మంత్రి వెల్లడించారు. బీసీ విద్యార్థులకు మెరుగైన విద్య అవకాశాలు కల్పించేలా ప్రస్తుతమున్న రెండు సీఈవోల సంఖ్యను పదికి పెంచుతున్నట్టుగా మంత్రి తెలిపారు.

హాస్టళ్ల నిర్వహణకు రూ.24.52 కోట్లు

హాస్టళ్ల నిర్వహణకు రూ.24.52 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. బడ్జెట్‌లో 98.10 కోట్లను ప్రతిపాదించగా, ఇప్పటికే 48.25 కోట్లను విడుదల చేసింది.

డ్రైవింగ్ ఎడ్యుకేషన్ తప్పనిసరి

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్టు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రవాణాశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సోమవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొత్తగా లైసెన్సులు పొందేవారికి డ్రైవింగ్ ఎడ్యుకేషన్‌ను తప్పనిసరి చేయాలని నిర్ణయించామని, హైదరాబాద్‌లోని 6 రవాణా శాఖ కేంద్రాలతోపాటు ఉమ్మడి జిల్లాల్లోని 9 కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నామని వెల్లడించారు.

సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
సెన్సేషన్ 70 ఎ/సి - ఖైరతాబాద్
అంజలి - సికింద్రాబాద్ 11.00,9.00
ఏఎంబి - గచ్చిబౌలి 10.45,4.40,7.20PM
ఏఏఏ - అమీర్‌పేట్ 10.30AM,7.15PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.25,12.40,3.15,8.35
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.25,3.05,8.15
ఐనాక్స్ - బంజారాహిల్స్ 2.15,10.40PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.00,4.50,10.40PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00AM,10.40PM
సత్యనెక్లెస్ మాల్స్ - కూకట్‌పల్లి 2.15,10.40PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.30AM,8.00PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 7.55PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.15,8.05PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 5.10,10.40PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.20,10.10PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15AM,8.15PM
PVR పివిఆర్ - మూసారాంబాగ్ 2.00,7.55PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.10AM,7.55PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.10,8.05PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 12.20,8.10PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 11.15AM,8.00PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.30AM,8.30PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 11.00AM,8.15PM
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15
తాత్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తూప్రాన్ 11.00,2.00,6.00,9.00
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 11.00,1.10,7.15PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00AM,8.20PM
Cinépolis సుధ - శాలిబండ 12.00,5.20PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 2.00,7.30PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 2.00,1.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.00,7.30PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.20,7.35PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15AM,6.15PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40,4.35,10.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.25,4.40PM
GPR జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 1.00PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.40AM,4.25PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.45AM,7.30PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.30AM,7.40PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 4.30AM,10.20PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.30AM,7.40PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00AM,7.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.30AM,8.00PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00AM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45AM,7.30PM
జెపి ఎ/సి - చందానగర్ 10.45AM,10.35PM
GLOBAL CINEMAS LLP

మల్టీప్లెక్స్ - రూ. 200/-, సిటీ సింగిల్ స్క్రీన్ - రూ. 150/-, డిస్ట్రిక్ట్ సింగిల్ స్క్రీన్-రూ. 110/-
WATCH AND ENJOY WITH YOUR FAMILY AT LOWEST PRICE



శాంతి 70 - నారాయణగూడ 6.00,9.00

అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,6.30PM
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట్ 2.30,9.45PM
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.20PM
సెన్సేషన్ సినిమాస్-ఖైరతాబాద్ 11.30,6.15PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 7.30,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 4.05PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.45PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.30PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.55PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.00PM
PVR PRISM మాల్ -గచ్చిబౌలి 4.30PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,4.55PM
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 4.30,10.40PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.45PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.10,7.10PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 3.55PM
INOX సత్యనెక్లెస్ మాల్స్ - కూకట్‌పల్లి 12.30,3.40PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.50,7.30PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.10PM
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,6.00PM
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
తాత్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 2.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 2.15,9.15
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.10PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10PM
లక్ష్మినరసింహ - మియాపూర్ 4.40PM
AMR ఏఎంఆర్ - మౌలాలి 1.00,4.15,10.30PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.15AM,10.15PM
MOVIETIME స్కైమాల్ ఎ/సి - సనత్‌నగర్ 4.00PM
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.30PM
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,6.15PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.45,9.40PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.25,7.30PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.15,4.20PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 4.35,10.45PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,4.35,7.35PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.25,1.30,10.45PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 4.25,10.35PM
AMB ఏఎంబి - గచ్చిబౌలి 12.40,7.20PM
ఏఏఏ - అమీర్‌పేట్ 4.00,10.30PM
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.50,2.50,7.50,10.50
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50,10.30PM
పివిఆర్ యస్2 ఎ/సి - వరంగల్
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
ప్యారడైజ్ ఎ/సి - కరీంనగర్
ముక్తాశ్రీనివాస ఎ/సి - కరీంనగర్
ఏషియన్ గీతా ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ వేణు ఎ/సి - నిజామాబాద్
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
పివిఆర్ జీవన్‌రెడ్డి ఎ/సి - ఆర్మూర్
ఏషియన్ శ్రీదేవి ఎ/సి - హన్మకొండ
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - అశ్వారావుపేట్
ఏషియన్ తిరుమల ఎ/సి - సూర్యాపేట్
మహానంద ఎ/సి - లక్సెట్టిపేట్
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
SVC గోల్డ్ ఎ/సి - మంచిర్యాల
అచ్చిరెడ్డి 70 ఎ/సి - హోలియా
మిరజ్ 70 ఎ/సి - రాయచూర్
పూర్ణిమ ఎ/సి - రాయచూర్
శివమాత ఎ/సి - సిరివార్
GLOBAL CINEMAS LLP

ASIAN LAKSHMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.45,6.30,9.45

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.15PM
PVR ఆర్.కె-బంజారాహిల్స్ 2.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25,8.05PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.45,7.20PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.30,2.10,8.00
PVR గలేరియా - పంజాగుట్ట 2.05,11.00PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.05,7.40PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.00,7.35PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 2.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.50,8.00PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.55,7.35PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 5.35PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 5.25PM
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 5.10PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 2.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.30,7.50PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.10,7.50PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.55PM
INOX సత్యనెక్లెస్ మాల్స్ - కూకట్‌పల్లి 1.15,7.30PM
INOX అశోక - వై.జంక్షన్ 5.00,10.40PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 3.40PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 1.00PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 3.40PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.50PM
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 4.30PM
AMB ఏఎంబి - గచ్చిబౌలి 10.15,4.25,7.35,10.30
ఏఏఏ - అమీర్‌పేట్ 1.15,7.35PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.30,7.30PM
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 4.25PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.20,10.30PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.45,7.40PM
అపర్ణ - నల్లగండ్ల 2.00,4.50PM
జెపి - చందానగర్ 4.40,10.35PM
ఎస్2 సినిమాస్-వరంగల్, జెమిని కాంప్లెక్స్ - వరంగల్, ముక్తాఎ2శ్రీనివాస - కరీంనగర్, ఎవిడి - మహబూబ్‌నగర్, శ్రీరామ - సుల్తానాబాద్, యస్ఆర్‌శ్రీనివాస - మంథని, పివిఆర్ వేణు - నిజామాబాద్, గీతాప్రసాద్ - నిజామాబాద్, విట్రోస్ - మిర్యాలగూడ, SVC జెమిని - మంచిర్యాల, SVC ప్రతిమా - కరీంనగర్, SVC మల్టిప్లెక్స్ - గద్వాల్, పివిఆర్ సినిమా - ఆర్మూర్, మిరజ్‌సినిమాస్ - రాయచూర్

SUPER HIT.. నేడే చూడండి

PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్- పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్- ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX సత్యనెక్లెస్ మాల్స్ - కూకట్‌పల్లి
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
AMR ఏఎంఆర్- మౌలాలి
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్-సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL- మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ- మియాపూర్
ASIAN సినీ స్క్వేర్ -ఉప్పల్
TIVOLI టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి- ఎల్‌బినగర్
ఏఏఏ ఎ/సి - అమీర్‌పేట్
AMB ఏఎంబి ఎ/సి -గచ్చిబౌలి
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
ASIAN ఎంక్యూబ్- అత్తాపూర్
లక్ష్మీకళ - మూసాపేట్
సినీమార్ట్-ఆర్.సి.పురం
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN ఏషియన్‌రాధిక- కాప్రా
PRASADS ప్రసాద్- ఎన్.టి.ఆర్.గార్డెన్స్
జెపి ఎ/సి - చందానగర్
ఎం.జె.ఆర్ - నారపల్లి
అపర్ణసినిమాస్- నల్లగండ్ల
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
GPR జిపిఆర్-కూకట్‌పల్లి
PVR పివిఆర్ యస్2-వరంగల్
PVR వేణు-నిజామాబాద్
PVR సినిమాస్-ఆర్మూర్
SVC ప్రతిమా - కరీంనగర్
SVC మల్టిప్లెక్ ఏ/సి-గద్వాల్
ఏషియన్ శ్రీదేవి 70 - హన్మకొండ
ఏషియన్ ముక్తా శ్రీనివాస్- కరీంనగర్
గీతా ఉషాప్రసాద్-నిజామాబాద్
ఎవిడి తిరుమల-మహబూబ్‌నగర్
విట్రోస్ సినీప్లెక్స్-మిర్యాలగూడ
మీరజ్ సినిమాస్-రాయచూర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP